ప్రజాశక్తి
బుధవారం 19 జూన్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంత్రి 'ఆనం'కు 'మాగుంట' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని పలువురు ప్రముఖులు కలిసి అభినందనలు తెలిపారు. మంగళవారం సంతపేటలోని మంత్రి నివాసానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల నేతలు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. టిడిపి నాయకులు, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా అర్చక సమాఖ్య సభ్యులు మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు ప్రసాదాచార్యులు, కార్యదర్శి శేషాచార్యులు, ఉప కార్యదర్శి గుడ్డూరు ఫణి కుమార్ శర్మ, సభ్యులు శ్రీశైలం శ్రీధర్ ఉన్నారు.

మంత్రి 'ఆనం'కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపి 'మాగుంట'

మెట్ట రైతులపై కరువు దరువు..!

మెట్ట రైతులపై కరువు విజృంభిస్తోంది. జూన్ ముగియవస్తున్నా జిల్లా వ్యాపితంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. కాలువులు, చెరువుల్లో అక్కడక్కడా డెల్టా ప్రాంతాల్లో నీటి నిల్వలద్వార పంటల సాగు జరిగినా మెట్ట ప్రాంతాల్లో తీవ్ర వర్షభావం కారణంగా పంటలు ఎండిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ రైతు భరోసా కేంద్రాలు రైతులకు భరోసా కల్పించలేదు. మినుము, కంది, నువ్వులు కొన్ని చోట్ల ఎండిపోయాయి. గతేడాది వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పంటలు ఎండిపోయాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయమూ అందలేదు. నేడు కరువు ప్రాంతాలు సందర్శించడానికి కేంద్ర బృందం జిల్లాలో పర్యటించనుంది. ఇదే సమయంలో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ పిఎం కిసాన్ పథకం కింద జిల్లాలోని 1.65 వేల మంది రైతులకు రూ.33.19 కోట్లు విడుదలయ్యాయి. ఒకటి రెండు రోజుల్లో రైతు ఖాతాల్లో జమ చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి తెలిపారు.

- ◆అడుగంటిన భూగర్భ జలాలు
- ◆నామ మాత్రపు పంటలు ఎండుముఖం
- ‘◆రైతు’కు భరోసా లేదు..ప్రభుత్వ సాయమూ లేదు..
- ◆నేడు కేంద్ర బృందం రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కరువు జిల్లా రైతాంగానికి కునుకు లేకుండా చేస్తుంది. అతివృష్టి, లేదంటే అనావృష్టి అన్నట్లు ఉంది రైతుల పరిస్థితి. జిల్లా సాధారణ వర్షపాతం 1080 మిల్లీమీటర్లు. ప్రతి ఐదేళ్లకోసారి మాత్రం వర్షం సరిపడ పడుతుండగా అనేక సందర్భాల్లో 600-700 మిల్లీ మీటర్లు మధ్యే నిలిచిపోతుంది. సోమశిల, కండలేరు, కనిగిరి, అల్లూరు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు కారణంగా డెల్టా ప్రాంతాల్లో పంటలు సాగుతున్నాయి. మెట్ట ప్రాంతాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు లేకపోవడంతో మొత్తం వర్షాలు పైనే ఆధారపడాల్సి వస్తుంది. గతేడాది వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు, సీతారామపురం, వరికుంటపాడు, ఆత్మకూరు, ఉదయగిరి, కలిగిరి, వింజమూరు మండలాల్లోనూ వర్షాలు సరిగా పడకపోవడంతో పంటలు దెబ్బతిన్నాయి. గతేడాది పొగాకు ,మినుము, నిమ్మ, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తమ పంటలు దెబ్బతిన్నాయని రైతు భరోసా కేంద్రాల్లో మొరపెట్టుకున్నా ఆ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదు. ఈ ఏడాది అంతకు మించిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. రుతుపవనాలు రాకపోవడంతో ఇప్పటి వరకు జిల్లాలో వర్షాలు పడలేదు. కండలేరు, సోమశిల ప్రాజెక్టుల్లో పూర్తిగా నీరు అడుగంటాయి. జిల్లాలోని 38 మండలాల్లో ప్రస్తుతం 10 మండలాల్లో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులున్నాయి. మినుము, కందులు, పెసలు పంటలు ఎండిపోయినట్లు అధికారులు లెక్కలు తయారుచేశారు. ఇది ఇలాగే కొనసాగితే పరిస్థితి మరింత దారుణంగా మారుతాయి.

కలిగిరిలో ఎండిన పత్తి పంట

10 మండలాల్లో కరువు పరిస్థితులు..!

జిల్లాలోని 38 మండలాల్లో 10 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. వలేటివారి పాలెం -36 శాతం, కందుకూరులో -29, లింగసముద్రం -44, సీతారామపురం -34, వరికుంటపాడు -52, కొండాపురం -40. కలిగిరి -45, దుత్తలూరు 42, మర్రిపాడు -23, కలువాయి -11 శాతం, సాధారణ వర్షపాతంలో తక్కువ శాతం నమోదైంది. ఈ పరిస్థితుల్లో ఆయా మండలాల్లో రైతులు పండించిన పంటలు ఎండుముఖం పట్టాయి. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాల సర్వే పూర్తిచేసి, ప్రకటించకపోయినా ఇప్పటికే ఆ పరిస్థితులు కనిపిస్తున్నాయి. డెల్టా ప్రాంతాల్లో కొద్దిపాటి నీటి నిల్వలతో సాగుకు ఉపక్రమిస్తుండగా, మెట్ట ప్రాంతాల్లో ఆరుతడి పంటలు వేసినప్పటికీ అవి ఎండిపోతున్నాయి. ప్రభుత్వం గుర్తించి రైతులను ఆదుకుంటే తప్ప వారి పరిస్థితి కుదుటపడే అవకాశాలు కనిపించడ లేదు.

వింజమూరు వద్ద ఎండిపోయిన నిమ్మ చెట్లు

నేడు కేంద్ర బృందం రాక..!

జిల్లాలో రబీ వ్యవసాయ సీజన్ కు సంబంధించిన నష్టాలను అంచనా వేసేందుకు బుధవారం కేంద్ర బృందం జిల్లాలో పర్యటించనుంది. కేంద్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ సందీప్ శర్మ నేతృత్వంలో మన్మథ ఉపాధ్యాయ, మదన్ మోహన్ మౌర్య జిల్లాలో పర్యటించనున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్లోని శంకరన్ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్లో కేంద్ర బృంద సభ్యులు పాల్గొంటారు. 11.30 గంటలకు వర్షాభావ పరిస్థితుల వల్ల కలిగిన నష్టాలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శిస్తారు. కరువు నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులు కేంద్ర బృంద సభ్యులకు వివరిస్తారు. మధ్యాహ్నం భోజనం అనంతరం 1.30 గంటలకు నెల్లూరు నుంచి బయలుదేరి కలిగిరి మండలం, గంగిరెడ్డిపాలెం చేరుకొని రైతులతో ముఖాముఖిగా మాట్లాడతారు. అనంతరం తెల్లపాడు గ్రామం చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతులతో మాట్లాడతారు. సాయంత్రం ఐదు గంటలకు తెల్లపాడు నుండి కొండాపురం మండలం, గొట్టి గుండాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతులతో మాట్లాడతారు. అనంతరం గొట్టి గుండాల నుండి ప్రకాశం జిల్లా ఒంగోలుకు చేరుకుంటారు. కేంద్ర బృంద పర్యటనకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి కరువు నివేదిక తయారుచేసినట్లు తెలిసింది. కమిటీ పరిశీలన తరువాత రైతులకు ప్రయోజనం కలుగుతుందని ఆశపడుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిఎం కిసాన్ కింద జిల్లాలోని 1,65,978 మంది రైతులకు రూ.33,19, కోట్లు విడుదల చేశారు. రెండు,మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

ప్రజల పక్షాన నిలిచేది కమ్యూనిస్టులే..!

రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు :సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, కార్మికుల పక్షా పోరాటం చేయడం, దేశ సమగ్రత, సమైక్య విషయంలో ఖచ్చితమైన తత్వంతో ఉండటమనేది కమ్యూనిస్టులకు మాత్రమే సాధ్యమని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. రూరల్ ఎంఎల్‌గా మూడో సారి విజయం సాధించిన తర్వాత ఆయన మొట్టమొదటి సారిగా మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులతో ముచ్చటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీలు నేటికీ ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ పోరాటాలు చేస్తున్నా యన్నారు. ప్రజాస్వామ్యం అన్ని రకాలుగా ముందుకు సాగాలంటే ఒక మంచి ప్రతిపక్ష ఎంతో అవసర మన్నారు. జిల్లాలో సిపిఎం బలమైన పార్టీ అన్నారు. అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం సారా వ్యతిరేక ఉద్యమం నుంచి అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిన ఘనత సిపిఎం పార్టీకే దక్కుతుందన్నారు. ప్రజల క్షేమం కోసం మాత్రమే పాలక పక్షానికి సిపిఎం సలహాలు, సూచనలు చేస్తుందని గుర్తు చేశారు. ఒక శాసనసభ్యుడిగా తాను ఒక పార్టీకి చెందిన వాడినైనప్పటికీ, రాజకీయ వైవిధ్యాలు తన పార్టీకి , సిపిఎం పార్టీకి ఉన్నప్పటికీ గడిచిన పది ఏళ్ల నుంచి సిపిఎం ఇచ్చిన సూచనలు, సలహాలు స్వీకరించామన్నారు. రూరల్ నియోజ కవర్గం పరిధిలో ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు తన వంత కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సిపిఎం జిల్లా కార్యాలయానికి రావడం మంచి సుబ ?పరిణామ మన్నారు. రాజకీయ పార్టీలు వేరైనప్పటికీ ప్రజా సమస్యలమీద పనిచేసే తత్వం కలిగిన వ్యక్తి శ్రీధర్‌రెడ్డి అన్నారు. అనేక సమస్యల పరిష్కారానికి సిపిఎంగా అనేక సలహాలు, సూచనలు చేశామని, ఆసమయంలో వాటి పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ప్రస్తుతం అనేక సమస్యలున్నాయని, పొట్టేపాళెం ప్రాంతంలోని కలుజు ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేసి శాసనసభ్యుడిగా ప్రజల మనస్సులో నిలిచిపోవాలని ఆకాంక్షించాచరు. సిపిఎం జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, కె.అజయ్‌కుమార్, గోగుల శ్రీనివాసులు, ఎం.మోహనరావు, శ్రీనివాసులరెడ్డి,మురళీ ఉన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఇసుక, గ్రావెల్ అక్రమాలపై కోటంరెడ్డి హెచ్చరిక

హద్దు మీరితే చర్యలు తప్పవని ఆగ్రహం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్ అక్రమంగా తవ్వకాలు చేసి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. ఆయన అక్రమ తవ్వకాలపై కన్నెర్ర చేశారు. నెల్లూరు రూరల్ గ్రామాల్లో ఎక్కడా కూడా గ్రావెల్, ఇసుక తవ్వకాలు ఉండకూడదన్నారు. కొన్ని అంశాలు తన దృష్టికొచ్చాయని, ప్రభుత్వం పాలసీ తీసుకొని వచ్చి జీఓ విడుదల చేసే వరకు ఇసుక, గ్రావెల్‌ని అక్రమంగా రవాణా చేస్తే ఉపేక్షించనని హెచ్చరించారు. దీనికి సంబంధించి ఇప్పటికే పోలీసు, మైనింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు కూడా జారీ చేశామన్నారు. అక్రమ రవాణాను ఎక్కడైనా అధికార పార్టీ నేతలు ఒకరిద్దరు ప్రోత్సహిస్తే అందుకు మూల్యం చెల్లించ ?కోవాల్సి వస్తుందని దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సుమారు 18 గ్రామపంచాయతీలు ఉన్నాయన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇసుక గ్రావెల్, అక్రమ రవాణా పై కన్నెర్ర చేయడంతో అక్రమ రవాణా దారులు హడలెత్తుతున్నారు. ప్రభుత్వం ఇసుక పాలసీ తీసుకొస్తుందని, ఇది అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని తెలిపారు. అప్పటి వరకు ఎలాంటి తప్పుడు పనులు చేసినా ప్రభుత్వం చూస్తు ఊరుకోదని స్పష్టం చేశారు. దీంతో మంగళవారం అక్కడక్కడా మైనింగ్ అధికారులు దాడులు చేసి లారీలు, ట్రాక్టర్లు పట్టుకున్నారు.

కోటంరెడ్డి శ్రీధ్‌రెడ్డి, ఎంఎల్ఎ

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి- నెల్లూరు :సీజనల్ వ్యాధులు నివారించడంతోపాటు 2027 నాటికి మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నివారణ, చర్యలపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, మెదడువాపు మొదల్కైన వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. మలేరియా కేసులు గుర్తించే ప్రక్రియను మెరుగుపరచాలన్నారు. రాపిడ్ టెస్టులలో పాజిటివ్ వస్తే కన్ఫర్మేషన్ టెస్టులు తప్పకుండా చేయాలన్నారు. అన్ని ల్యాబ్‌లలో రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. నీటి గుంటల్లో నీరు నిల్వలేకుండా చూడాలని, నీటిగుంటల్లో దోమల లార్వాలు వద్ధి చెందకుండా గంబూషియా, గుప్పి చేపలను వదిలిపెట్టాలన్నారు. అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరచాలన్నారు. కళాశాలలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జనావాసాలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయాలన్నారు. జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, జిల్లా మలేరియా నిర్మూలన అధికారి హుస్సేనమ్మ, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, ఐసిడిఎస్ పీడీ హేనాసుజన్, మెప్మా పీడీ రవీంద్ర, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగేశ్వరరావు, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమల ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరరినారాయన్

ఎంఎల్ఎ ఇంటూరిని కలిసిన పాదయాత్ర బృందం

'ఇంటూరి'ని కలిసిన పాదయాత్ర బృందం

ప్రజాశక్తి-కందుకూరు : సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గ ఎంఎల్ఏగా ఇంటూరి నాగేశ్వరావు భారీ మెజారిటీతో పాటు రాష్ట్రంలో టిడిపి ఘనవిజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు సిఎంగా ఎన్నికైన సందర్భంగా కందుకూరు నియోజకవర్గ యువనాయకుడు అబ్బూరి వేణు ఆధ్వర్యంలో ఇంటూరి నాగేశ్వరావు అభిమానులు మొక్కు తీర్చుకునేందుకు కందుకూరు అంకమ్మ తల్లి ఆలయం నుంచి తిరుమల వరకు చేసిన పాదయాత్ర విజయవంతంగా ముగించుకున్నారు. మంగళ`వారం ఎంఎల్ఎ నాగేశ్వరరావును కలిసి స్వామివారి ప్రసాదం అందజేశాఉ.కందుకూరు నియోజవర్గ యువ నాయకుడు అబ్బూరి వేణు ఆధ్వర్యంలో ఎంఎల్ఎను కలిసిన వారిలో అబ్బూరి చందు, మధిర బ్రహ్మరూప్, పత్తిపాటి పవన్, వేము లూరి సాయి, వేములూరి బ్రహ్మం, వేంకట్, రమణయ్య, సంపత్, శ్రీను, ప్రకాష్, వెంగబాబు, బాబీ పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ఆరోగ్యం

ప్రజాశక్తి-కందుకూరు : మానసిక ప్రశాంతత, బుద్ధి వికాసం కలుగుతుందని పిరమిడ్ ఆధ్యులు టీ.ఎస్.రామ మూర్తి ఉద్బోధించారు. ప్రకాశం బాలుర వసతి గహంలో విద్యార్థులతో సుమారు గంట సేపు ధ్యానం నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థుల్లో 75శాతం పరి పూర్ణత సాధించామని మాస్టర్ కి ఫీడ్ బ్యాక్ రావడం హర్షదాయకమని వార్డెన్ రజిని పేర్కొన్నారు. ప్రతినెల ఒక్కరోజైనా ధ్యానం తరగతులు నిర్వహింప చేయాలని విద్యార్థులు కోరడం మరో శుభ పరిణామాన్ని వార్డెన్ సంతోషం వ్యక్తం చేశారు. మాస్టర్ టి.ఎస్.ఆర్ మూర్తి మాట్లాడారు.

ఆలయాల పూర్వ వైభవానికి కృషి : ఆనం

ప్రజాశక్తి - నెల్లూరు :రాష్ట్రంలోని ఆలయాల అభివద్ధి, పునర్నిర్మాణ పనులపై ప్రత్యేక దష్టి సారించి ఆలయాల పూర్వవైభవానికి కషి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సంతపేటలోని మంత్రి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక శతాబ్దాల చరిత్ర గల ఆలయాలు ఎన్నో ఉన్నాయన్నారు. వీటి అభివద్ధి, పునర్నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు. ప్రధాన ఆలయాలను మరింత పటిష్టం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దేవాదాయశాఖలో ప్రక్షాళన చేపట్టి సమూల మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అనేక ఆలయాలకు ఎన్నో వందల ఎకరాల్లో భూములు, ఆస్తులు వున్నా ఆలయాలు అభివద్ధికి నోచుకోకుండా వుండిపోయాయని, ఇలాంటి ఆలయాలను గుర్తించి దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు చట్టప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనేక దేవాలయాల భూములు, ఆస్తులను ఇతరులు అన్యాక్రాంతం చేసి కబ్జాలకు పాల్పడి వున్నారని, వీటిని గుర్తించి అధికారులతో సమీక్షించి చట్టప్రకారం ముందుకెళ్తామన్నారు.

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

వాగ్దానాలను అమలు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల్లో టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ తెలిపారు. పొదలకూరు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ విస్తత జనరల్ బాడీ సమావేశం, కామ్రేడ్ బి. మనోహర్ అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా చంద్ర రాజగోపాల్ పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోనే జనసేన, బిజెపి కూటమి భారీ మెజార్టీతో రాష్ట్రంలో అధి . కారంలోకి వచ్చింద న్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాటిలో ఐదు హామీలపై ముఖ్యమంత్రి తొలి సంతకాలు చేసి అమలు జరిపే దానికి సిద్ధపడడాన్ని సిపిఎం స్వాగతిస్తుందన్నారు. అదేవిధంగా మిగతా హామీలన్నిటిని కూడా అమలు చేయాలని కోరారు. స్మార్ట్ మీటర్ల రద్దు చేస్తారని, ఉపాధి కల్పిస్తారని, ధరల భారాలను తగ్గిస్తారని, సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని టిడిపి కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు ఆశతో ఉన్నారన్నారు. గత ఐదేళ్ల పాల నలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. జనంపై విపరీతమైన భారాలు మోపిందన్నారు. అవి నీతిలో కూరుకు పోయిందన్నారు. ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, వివిధ తరగతుల వారి నిరసనలను ప్రజా ఉద్యమాలను నిరంకుశంగా అణచివేసే చర్యలకు పాల్పడిం దన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన అన్ని వినాశకర బిల్లులను బలపరి చిందన్నారు. వీటన్నింటి వల్ల తీవ్ర అసంతృప్తితో ప్రజలు ఎన్నికల్లో వైసీపీని దారుణంగా ఓడించారన్నారు. ఓటమికి కారణాలపై ఆత్మ విమర్శ చేసుకోకుండా, ప్రజలపై అసంతృప్తి వ్యక్తం చేయడం సరికా దన్నారు.గత ప్రభుత్వ హయాంలో న్యాయమైన తమ కోరికల సాధన కోసం అంగన్‌వాడీ, ఆశా వర్కర్స్, మున్సిపల్, ఆర్టీసీ, వ్యవసాయ కార్మికులు, మహిళ, ఉపాధ్యాయ సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టారన్నారు. ఉద్యమించిన వివిధ ప్రజా సంఘాల, ప్రతిపక్షాల కార్యకర్తలపై నిర్బంధంతో పాటు అక్రమ కేసులు బనాయిం చిందన్నారు. ఇలాంటి నిరంకుశ పోకడలకు ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం స్వస్తి చెప్పి, అక్రమ కేసులను ఉపసంహరిం చుకోవాలని, ప్రజా సమస్యలపై సంబంధిత సంఘాలతో చర్చించి సామరస్యంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయ కులు కె. పెంచల నరసయ్య, మనోహర్, బాబు, రంగయ్య, స్వర్ణలత, మణి, కాలేషా, పాండు ఉన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్

కార్యకర్తల సమిష్టి కృషితో మంచి ఫలితాలు : వేమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల సమిష్టి కషి ఫలితంగానే తాను ఎంపిగా, కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఏగా తన సతీమణి వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి విజయం సాధించా గలిగామని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని, ప్రజల ఆశీర్వాదాలతో ప్రజా ప్రతినిధులైన తమకు అవకాశం దక్కడం సంతో షకరంగా ఉందన్నారు. కనుపర్తిపాడు సమీపంలోని వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కోవూరు నియోజకవర్గ టిడిపి జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దం పతులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంతగా అభిమానించి ప్రజలు కోవూరు ఎంఎల్ఏగా ప్రశాంతి రెడ్డిని, ఎంపీగా తనను భారీ మెజారిటీతో గెలిపించిన వారి రుణం తప్పకుండా తీర్చుకుంటామన్నారు.కార్య దక్షత కలిగిన వ్యక్తులుకు జిల్లాలో చంద్రబాబు నాయుడు మంత్రి పదవులు కట్టబెట్టడం జిల్లావాసులు చేసుకున్న అదృష్టమన్నారు. అపార అనుభవమున్న మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామ నారాయణ రెడ్డి అని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఇఫ్కో కిసాన్ సెజ్, కేంద్ర రక్షణ శాఖకు సంబంధించిన మిథాని ప్రాజెక్టులు సాధించి కోవూరు యువతకు ఉపాధి అవకాశాల కల్పిస్తామన్నారు. వయసులో చిన్నవాడైనా పోలంరెడ్డి దినేష్ రెడ్డి పరిణతి చెందిన నాయకుడన్నారు. ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఒత్తిళ్ళు, అడ్డంకులు, అవాంతరాలు ఎదురైనా వెన్ను చూపి పారిపోకుండా తన వెన్నంటి ఉండి తనను అఖండ మెజారిటీతో గెలిపించిన ఎన్డీఏ కార్యకర్తలు, కోవూరు ప్రజానీకానికి తన విజయం అంకితం చేస్తున్నానన్నారు. మాజీ ఎంఎల్ఏ సోదరులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పోలంరెడ్డి దినేష్ రెడ్డి సహకారం మరువలేనిదన్నారు. అనంతరం టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు రెడ్డి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, జనసేన కోవూరు ఇంచార్జ్ హరిరెడ్డి మాట్లాడారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాకతో నెల్లూరు జిల్లాలో రాజకీయ సమీ కరణలు మారిపోయాయన్నారు. వార్ వన్ సైడ్ అన్నట్టు గతమెన్నడూ లేనివిధంగా టిడిపి పదికి పది స్థానాలు సాధించిందని కొనియాడారు. టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు రెడ్డి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, జనసేన కోవూరు ఇంచార్జ్ హరిరెడ్డి ఉన్నాడ.

మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి దంపతులు

'వేమిరెడ్డి' దంపతులకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డిలను జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. మంగళవారం వేమిరెడ్డి దంపతుల స్వగృహానికి చేరుకున్న జనసేన నాయకులు గునుకుల కిషోర్ మాట్లాడుతూ తాను కావాలని అనుకుంటే రాజ్యసభ పదవి వరిస్తుందన్న దగ్గర నుంచి అవసరమైతే ప్రత్యేక్ష ఎన్నికల్లో పోటీ చేసి ప్రజా క్షేత్రంలో భారీ విజయాన్ని సైతం సాధించి తీరుతామని నిరుపించిన వారు వేమిరెడ్డి దంపతులన్నారు. శత్రుమూకల మాటల తూటాలను ధైర్యం గా,చిరునవ్వుతో ఎదుర్కొని భారీ మెజారిటీ తో గెలిచిన జిల్లా రుద్రమ కోవూరు నియోజకవర్గం మొదటి మహిళా ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కావడంతో ఎంతో సంతోషకరమన్నారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సతీమణి విజయలక్ష్మి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మం గుప్తా దంపతులు పాల్గొన్నారు.

పెద్దపులి కారును ఢీకొట్టలేదు..

అటవీ శాఖాధికారి ఆవుల చంద్రశేఖర్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా లోని ఆత్మకూరు రేంజ్ పరిధిలోని కదిరి నాయుడు పల్లి అటవీ ప్రాంతంలో సోమవారం జరిగిన ప్రమాద సంఘటన లో వాహనం పెద్ద పులి ని ఢీ కొట్టిందనే వార్తలో నిజం లేదని జిల్లా ఫారెస్ట్ అధికారి ఆవుల చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ విషయమై మంగళవారం జిల్లా ఫారెస్ట్ అధికారి కార్యాల యంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆత్మకూరు రేంజ్ పరిధిలోని కదిరి నాయుడు పల్లి అటవీ ప్రాంతంలో సోమవారం జరిగిన ప్రమాద సంఘటన కు సంబంధించి ప్రాథమిక విచారణ నిర్వహించామన్నారు. ప్రమాద సంఘటనలో దెబ్బతిన్న వాహ నాన్ని శాస్త్రి యంగా పరిశీలించగా, ఇనుప బంపర్ 13 సెంటిమీటర్లు లోపలికి పూర్తిగా వంగిపోయి ఉందన్నారు. అక్కడ ఎటువంటి రక్తపు మరకలు లేవని,వన్య ప్రాణుల ఎముకల పట్టుత్వం వాహనాల ఇనుప బంపర్ బలం కన్నా తక్కువ కాబట్టి ఖచ్చితంగా పెద్ద పులి తదితర వన్య ప్రాణుల వలల వాహనానికి అంత పెద్ద ప్రమాదం జరిగే ఆస్కారం లేదన్నారు. గతంలో జిల్లాలోని అటవీ ప్రాంతంలో పెద్ద పులి ఉన్నట్టుగా గుర్తించామని, ఆ పాదముద్రలు ప్రస్తుత ప్రమాద సంఘటన లో లభించిన పాదముద్రలు ఒకటి కావని పరిశీలనలో తేలిందన్నారు. ప్రమాద సంఘటన జరిగినప్పటినుండి కిలోమీటర్ పరిధిలో డ్రోన్ కెమెరాల సహాయంతో 4 ప్రత్యేక టీములతో కుంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామన్నారు. గాలింపు చర్యలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న అటవీ శాఖాధికారి చంద్రశేఖర్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
కావలెను
JOB VACANCY
ప్రముఖ అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి దినపత్రికలో ఈ క్రింది మండలాల్లో విలేకర్లుగా పనిచచేయుటకు ఆసక్తికలిగిన అభ్యర్థులు కావలెను
పని చేయవలసిన మండలాలు
- నెల్లూరు అర్బన్
- నెల్లూరు రూరల్
- ముత్తుకూరు
- చేజర్ల
- బుచ్చిరెడ్డిపాళెం
- వింజమూరు
- సైదాపురం
- మనుబోలు
- దుత్తలూరు
ఇంటర్వ్యూ తేది: 19-06-2024 బుధవారం ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గం॥ల వరకు
అర్హత: ఏదైనా పత్రికలో పనిచేసిన అనుభవం, స్థానిక అంశాలపట్ల అవగాహన చొరవ కలిగిన వారికి ప్రాధాన్యం...
సంప్రదించవలసిన చిరునామా...
ప్రజాశక్తి జిల్లా కార్యాలయము
అపోలో హాస్పిటల్ ఎదురుగా డా॥ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం, నెల్లూరు.
ఫోన్: 94900 99244, 274, 276.

పాఠశాలలో ఎంఇఒ సందర్శన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల పరిధిలోని ముస్తాపురం గ్రామంలోని పాఠశాలలను మంగళవారం స్థానిక మండల ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ముస్తాపురం గ్రామంలోని ఎంపిపిఎస్ ఉర్దూ, ఎస్‌సి, ఎస్‌టి పాఠశాలల్లోని విద్యార్థులకు పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాల గురించి, మిగిలి ఉన్న స్టాక్ వివరాలు తెలుసుకొని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా, సరైన రీతిలో విద్యార్థులకు బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేటట్లు డ్రాపౌట్స్‌ను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను కోరారు. అనంతరం పాఠశాలలోని మూత్రశాలలను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతరం పరిశుభ్రతను పాటించేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను సూచించారు.

ఈవిఎంలపై వైసిపి విమర్శలు సిగ్గుచేటు

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈవిఎంల పనితీరుపై విమర్శించడం సిగ్గుచేటని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, జెడ్‌పి మాజీ చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక చెంచురామయ్య అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో 151 సీట్లు సాధించామని ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డికి ఆనాడు ఈవిఎంలు కనబడలేదా అంటూ ప్రశ్నించారు. ఈరోజు జగన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలన నచ్చక, విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు కసితో చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని దీవించారని అందులో భాగంగా 164 సీట్లు గెలిపిస్తే ఈవిఎంలు సక్రమంగా పనిచేయ లేదని ఆరోపించడం జగన్మోహన్ రెడ్డి మూర్ఖత్వానికి, ఆయన రాజకీయ పతనానికి నిదర్శనమన్నారు. రాబోవు రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పుట్టగతులు ఉండవంటు హెచ్చరించారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు సరైన అభ్యర్థి అని రాష్ట్ర ప్రజలు భావించినట్లు పేర్కొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : అధికారులు విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవని బోగోలు తహశీల్దార్ వెంకటరత్నం హెచ్చరించారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో విఆర్ఒ, పంచాయతీ సెక్రటరీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో తహశీల్దార్ వెంకటరత్నం, ఎంపిడిఒ జమ్మి ఉల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటరత్నం మాట్లాడుతూ మండలంలోని 16 పంచాయతీల్లో అక్రమ లేఅవుట్లు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రెవెన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది కలిసి కోఆర్డినేషన్ చేసుకుని పనిచేయాలని అధికారులకు సూచించామన్నారు. అధికారులు విధులపై అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని విధులకు హాజరు కాని పక్షంలో లాంగ్ లీవ్ పెట్టి వెళ్లాల్సిందని తెలిపారు. గ్రామస్థాయిలో జరిగే కార్యక్రమాలలో రెవెన్యూ, పంచాయతీ అధికారులతో గ్రూపులను తయారు చేయాలని ఇఒపిఆర్‌డికి సూచనలు జారీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జాలీ బాయ్, విఆర్ఒ కిరణ్, పార్థసారథి, విఆర్ఒలు, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి : ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామదూతస్వామి షష్టిపూర్తి సందర్భంగా ఆయన భక్తుల ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. గుడ్లూరు మండలం చేవూరులోని రామదూత స్వామి ఆశ్రమంలో జరిగిన ఈ శిబిరంలో కావలి పట్టణానికి చెందిన పలువురు రక్తదానం చేశారు. శిబిరాన్ని ఆశ్రమ చైర్మన్ బి.హనుమంత రావు, బి.శ్రీనివాసరావు, పి.మురళీ, ఎస్ దేవ్, కె.హరినారాయణ ప్రారంభించారు. ఈ శిబిరంలో 69మంది రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ కె.హరినారాయణ సారథ్యంలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

ప్రజాశక్తి-కావలి : విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయలు కల్పించి వారికి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పలు ప్రభుత్వ గురుకుల, మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాల్, సిబ్బంది అలాగే పలు ప్రభుత్వ వసతి గృహలకు సంబంధించిన వార్డెన్లు, సిబ్బంది ఎంఎల్ఎను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను వారు సత్కరించారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు, వసతి గృహల్లోని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, వసతులలో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. నాణ్యమైన ఆహారం అందించడంలో రాజీపడొద్దన్నారు.

పలుచోట్ల 'బడి బాట'

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ఊటుకూరు, అన్నారెడ్డి పాలెం, ముదివర్తి గ్రామాల్లో మంగళవారం అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమం సెక్టార్ సూపర్‌వైజర్ రమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి తన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించడం వల్ల విద్యతో పాటు ఆటపాటలతో పోషకాహారం అందిస్తామన్నారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు ప్రీస్కూల్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గ్రామాల్లోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు బడిబాట కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తిరుపతమ్మ, సీనమ్మ, హేమలత, లావణ్య, శారద, సులోచనమ్మ, గ్రామ సచివాలయ సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శి రాజ్యలక్ష్మి, విద్యార్థుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని పాతదేవరాయపల్లి గ్రామంలో మంగళవారం అనంతసాగరం ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఒ పద్మావతి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ శారద సూచనలతో అంగన్‌వాడీ వర్కర్లు బడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి 3 సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. 3యేళ్ల పిల్లలను పిపి 1 పుస్తకాలు, 4యేళ్ల పిల్లలకు పిపి 2 పుస్తకాలు అంగన్వాడీ కేంద్రాలలో ఇంగ్లీష్ మీడియం గురించి తల్లిదండ్రులకు అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త చెరుకూరు పెంచలనరసమ్మ, ఆయాలు పత్తారు, బాల ఓబులమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిఎం కిసాన్ నిధులు జమ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్ర వారితో రైతు సదస్సు మద్రాస్ ఫర్టిలైజర్ లిమిటెడ్ వారితో మంగళవారం ఆత్మకూరు పట్టణంలో దేవి శ్రీదేవి ఫర్టిలైజర్స్ వారి ఆధ్వర్యంలో రైతుల సదస్సు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారణాసి నుండి లైవ్ ప్రోగ్రాంలో రైతుల ఖాతాల్లో నగదు వేశారు. ప్రోగ్రాంను ఆత్మకూరు పట్టణంలో ఎల్ఇడి స్క్రీన్ ద్వారా రైతులు వీక్షించారు. కార్యక్రమానికి మాజీ ఎఎంసి చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, మద్రాస్ ఫెర్టిలైజర్స్ రీజినల్ మేనేజర్ ఆదినారాయణస్వామి, టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, రైతు నాయకుడు, విహెచ్‌పి వైస్ ప్రెసిడెంట్ సోమవారం యానాద్‌రెడ్డి మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ అడిషనల్ మేనేజర్ కె.రాము నెల్లూరు దేవి శ్రీదేవి ఫర్టిలైజర్స్ ప్రోపరేటర్ కుడుములు సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో పిఎం కిసాన్ నిధులు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిది పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేశారు. మండలంలో 7110మంది రైతులకు 17వ విడత క్రింద రూ.1,42,20000 పిఎం కిసాన్ నిధులను రైతుల బ్యాంక్ ఖాతాలలోకి జమ చేశారని వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. కార్యక్రమానికి కోడూరు పెంచలభాస్కర్ రెడ్డి, భక్కయ్య నాయుడు, అడపాల సుధాకర్ రెడ్డి, ఇతర రైతులు, అధికారులు పాల్గొన్నారు.

నిహార్‌వర్మ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అనంతసాగరం : పెన్నానది తీరాన వెలిసి ఉన్న పరమానంద ఆశ్రమంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం మంగతాయారమ్మ మండపంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి ఆశీస్సులతో తండ్రి నందిమండలం నిరంజన్ రాజు, తల్లి పూజా శంకర్ ఆధ్వర్యంలో నందిమండలం నిహార్‌వర్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి సమక్షంలో, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో జన్మదిన కేకును కట్ చేశారు. నిహార్ వర్మ తల్లిదండ్రులకు కేకును తినిపించారు. శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి కేకును భక్తులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గోను చలపతి, మేకల చెంచయ్యలకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గోను చలపతి, మేకల చెంచయ్యల 26వ వర్ధంతి సందర్భంగా 20వ డివిజన్ నక్కలగుంట ప్రాంతంలోని వారి స్థూపం వద్ద రూరల్ డివైఎఫ్ఐ, సిపిఎం, సిఐటియు నాయకులు కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్, రూరల్ సిపిఎం ఇన్‌ఛార్జ్ మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోను చలపతి, మేకలు చెంచయ్యలు డివైఎఫ్ఐ జిల్లా నాయకులుగా అనునిత్యం యువతీ యువకులను సమీకరించి వారి సమస్యలపై నిరంతరం పని చేస్తూ రూరల్ ప్రాంతంలో ఒక మహా యువజన ఉద్యమాన్ని నిర్మించిన నాయకులన్నారు. అంతేకాకుండా ,స్థానికంగా ప్రతి ప్రాంతంలో కేరళ తరహాలో స్థానిక డివైఎఫ్ఐ కమిటీలను ఏర్పాటు చేసి నిరంతరం ప్రజా సమస్యలపై యువతీ యువకులను కదిలించి సమస్యల పరిష్కారానికి కషి చేసి అనేక విజయాలు సాధించారన్నారు. ప్రజల మన్ననలు పొందుతున్న సందర్భంలో మతోన్మాద బిజెపి ముష్కరులు రౌడీమూకలను ఉసుగొల్పి హత్య గావించారన్నారు. ప్రజామద్దతు ఉన్న నేతలను హత్య చేసినంత మాత్రాన, ప్రజల నుండి సిపిఎం పార్టీని దూరం చేయలేరని, రాజకీయ హత్యలను మానుకోవాలని హితవు పలికారు. గోను చలపతి, మేకల చెంచయ్యల ఆశయ సాధన కోసం నిరంతరం పని చేస్తేనే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్, నగర సిపిఎం కార్యదర్శులు బత్తల కృష్ణయ్య, కత్తి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు సూర్యనారాయణ, రూరల్ సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, కొండా ప్రసాద్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పాటల సీనయ్య, దేవతాటి సంపత్ కుమార్, సిపిఎం శాఖా కార్యదర్శులు, ఒంగోలు సుధీర్, సురేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణ, నరసింహ, డివైఎఫ్ఐ రూరల్ కన్వీనర్ గోను చైతన్య, స్థానిక నాయకులు కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు.

రైల్వే వనరులను కాపాడండి..

ప్రజాశక్తి-బిట్రగుంట

జనరల్ సెక్రటరీని కలసిన అభివృద్ధి కమిటీ సభ్యులు

బిట్రగుంట ఉన్న రైల్వే వనరులను కాపాడాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ ప్రతినిధి షేక్ నూరుద్దీన్ పేర్కొన్నారు. బిట్రగుంటలో ఉన్న రైల్వే వనరులను కాపాడాలంటూ కమిటీ సభ్యులు, గ్రామస్తులు బిట్రగుంటకు విచ్చేసిన మజ్దూర్ యూనియన్ ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ సిహెచ్ శంకర్రావు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఆయనను కలిసి ఈ మధ్యకాలంలో రైల్వే రిజర్వేషన్ సదుపాయాన్ని తొలగించిన విధానాన్ని ఆయనకు వివరించారు. ఇక్కడ ఉన్న రైల్వే వనరులను రైల్వేశాఖ ఉన్నతాధికారులు ఒక్కొక్కటిగా కాకుండా, నెల్లూరు వంటి ప్రాంతాలకు తరలించడంపై అసహనం వ్యక్తం చేశారు. బిట్రగుంటను రైల్వే పరంగా అభివృద్ధి చేసి తొలగించిన రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను మళ్లీ ఏర్పాటు చేయాలని, కరోనా ముందు ఆగేటువంటి రైళ్లతో పాటు బిట్రగుంటలో ఇంటర్‌సిటీ, జనశతాబ్ది వంటి ఎక్స్‌ప్రెస్ రైల్వే హాల్టింగ్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నాయకులు బత్తుల రవిచంద్ర, రాజారత్నం, మునుస్వామి, వేణుగోపాల్, భాగ్యరాజ్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, వాకర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కుందుర్తి శ్రీనివాసులు, స్వర్ణరాజు, జహీర్, మైకేల్, తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు శిక్షణ

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న ఆర్‌జెడి నిర్మల్‌కుమార్

ప్రత్యేక నైపుణ్యాల శిక్షణ ద్వారా అధ్యాపకులు బాగా శిక్షణ పొంది విద్యార్థులకు చేరవేయాలని, తద్వారా విద్యార్థులు మంచి ప్లేస్‌మెంట్ సాధించేందుకు తయారవుతారని ఆర్‌జెడి ఎ.నిర్మల్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రత్యేక నైపుణ్యాలపై అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆర్‌జెడి నిర్మల్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జికె అధ్యాపకులకు ఐఒటి ప్రోగ్రాంపై శిక్షణ ఇచ్చారు. నెల్లూరు ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, ఆత్మకూరు ప్రిన్సిపల్ బి.నాగేశ్వరరావు, ఐఒటి శిక్షణ ప్రోగ్రాంపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి నిర్మల్ కుమార్ మాట్లాడుతూ ఐఒటి శిక్షణ కార్యక్రమంలో 30మంది అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. పాలిటెక్నికల్ కళాశాల డైరెక్టర్ చదలవాడ నాగరాణి (ఐఎఎస్) సహకారంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అడిషనల్ కోర్సులను విద్యార్థులకు నేర్పించాలని ఉద్దేశంతో స్టాఫ్‌కు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ఎన్ఐటి చెన్నయ్ వారి సహకారంతో ఐదు రోజులపాటు జరగనున్న ఈ శిక్షణ ఈరోజు నుండి ప్రారంభమైందని తెలిపారు. ముఖ్యంగా ఐఒటి యాక్ట్ కోర్సుల వల్ల పిల్లలు లేటెస్ట్‌గా 4.0 ఇండస్ట్రీ సంబంధించి టెక్నిక్స్ గానీ ఎడ్యుకేషన్ 4.0 సంబంధించి ట్రాన్స్‌ఫార్మేషన్ గానీ జరిగి పిల్లల వాళ్ల భవిష్యత్తులో సాంకేతిక నైపుణ్యాల మంచిఉద్యోగాలు సంపాదించుకునేందుకు ఉపయోగ పడుతుంద న్నారు. డైరెక్టర్ నాగవాణి కృషితో టెక్సా ఇన్వెస్ట్‌మెంట్, కానీ థాట్స్, ఓట్స్ జికె ఇలాంటి పెద్దపెద్ద కంపెనీలలో ఎస్‌వి రీజన్లో ముఖ్యంగా నంద్యాల పాలిటెక్నిక్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ అనంతపురం, ఎస్‌వి పాలిటెక్నిక్ తిరుపతి, ఎస్‌పి రీజన్‌లో ఎక్కువమంది పిల్లలు చేరారు. పిల్లలు సాంకేతిక విలువలు తెలుసుకొని ఆ నైపుణ్యం తెలుసుకొని భవిష్యత్తులో వాళ్ల ప్లేస్‌మెంట్ పొందే విషయం ఈ ఐఒటి ప్రోగ్రాం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణలో అధ్యాపకులు తెలుసుకొని విద్యార్థులకు చేరవేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.నాగేశ్వరరావు, నెల్లూరు ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, నీట్ శిక్షకుడు డాక్టర్ జికె పాల్గొని అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

బీద, వేమిరెడ్డిలను కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌లను వరికుంటపాడు మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు రాజకీయాల అంశాలపై వారు చర్చించారు. మండల తెలుగు యువత ముజ్జే లక్ష్మీనారాయణ, దుత్తలూరు మాజీ ఎంపిపి రవీంద్రబాబు ఉన్నారు.

భూ ఆక్రమణలపై న్యాయ విచారణ జరిపించాలి

ప్రజాశక్తి-కావలి

నినాదాలు చేస్తున్న నాయకులు

కావలి రియల్ ఎస్టేట్ వారు ఆక్రమించుకొన్న భూములన్నింటిపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. మంగళవారం కావలిలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఆర్‌డిఒ కార్యాలయ పరిపాలన అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ కావలి డివిజన్‌లో వైఎస్ఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు కొన్ని వందల ఎకరాల భూములను కబ్జా చేయడమే కాకుండా ఆ భూముల్లో గ్రావెల్ తవ్వి అక్రమంగా అమ్ముకున్నారన్నారు. అలాగే రైల్వే మూడో లైన్‌కు కూడా భారీగా అమ్ముకొన్నారని తెలిపారు. రుద్రకోట వద్ద 515 సర్వే నెంబర్‌లో 700 ఎకరాలు గ్రావెల్ తవ్వుకొని పాతూరుకు చెందిన మహేంద్ర, కేశవనాయుడు ఇంకా అనేకమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారస్థులు అమ్ముకొన్నారని తెలిపారు. పేదల భూములు డిఫారం పట్టాభూములు, సిజెఎఫ్ఎస్ భూములు, కాలువలు, గుంతలు మొత్తం ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ అయ్యే ఒక్క నెంబర్‌పై వందల ఎకరాలు రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. దానికి సబ్ రిజిస్ట్రార్ కూడా బాధ్యుడే అని తుమ్మలపెంటకు పోయేదారిలో కూడా దళితులు, యానాదులకు సంబంధించిన భూములను కూడా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. తిప్ప దగ్గర 150 ఎకరాలు గ్రావెల్ తవ్వి అందులో పాఠశాలకు సంబంధించిన స్థలంలో కూడా తవ్వి అమ్ముకొన్నారని తెలిపారు. ఇప్పుడు కూడా మాజీఎంఎల్ఎ పేరిట నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల రోజు కూడా తవ్వుతున్నారని తెలిపారు. ఆములూరులో 400 ఎకరాల దళితుల భూముల్లో గ్రావెల్ తవ్వుకొని అమ్ముకొన్నారని తెలిపారు. అందులో రాజుపాలెంకు చెందిన ఒక్క వైఎస్ఆర్ పార్టీకి చెందిన ఎస్‌సి నాయకుడు కూడా కోట్ల రూపాయిలు గడిరచారని తెలిపారు. ఈ విధంగా కావలి డివిజన్ మొత్తం కుళ్ళపొడిచారని తెలిపారు. వందల ఎకరాల భూములను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. కెకెగుంటలో 776 సర్వే నెంబర్‌లో 100 ఎకరాల్లో గ్రావెల్‌ను మాజీ సర్పంచ్ తవ్వుకొని కోట్ల రూపాయిలు సంపాదించారని తెలిపారు. సమగ్ర న్యాయ విచారణ జరిపించి గుంట పోరంబోకు, కాలువలు, సిజెఎఫ్ఎస్ ల్యాండ్ ఎంత ఉందో తేల్చాలని తెలిపారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, చౌటూరి వెంకటరత్నం, నూనె శ్రీనయ్య, పి.శ్రీను, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు

ప్రజాశక్తి-సంగం

సంగం జెడ్‌పి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య విద్యార్థుల నుండి అడ్మిషన్ల తీసుకునే ప్రక్రియ చేపట్టారు. తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని తమ పిల్లలకు అడ్మిషన్లు తీసుకున్నారు. ముందుగా గత పదవ తరగతి ఫలితాల్లో మండలం మొదటి స్థానంలో నిలిచిన వైష్ణవిని మెమొంటో వచ్చి అభినందించారు. అనంతరం హెడ్‌మాస్టర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమపిల్లలను అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. ఇప్పటికే 40మందికి పైగా అడ్మిషన్లు పొందారన్నారు. తమ పాఠశాలలో ఇంటర్ ఉందని, మంచి విద్యాబోధన అందించే ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఎన్‌సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇలా ఎన్నో సౌకర్యాలు ఉన్నాయన్నారు. గత పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల మంచి ఉత్తీర్ణత సాధించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా 100శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

ఇసుక, గ్రావెల్ అక్రమాలపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-కోవూరు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

సహజ వనరులను కొల్లగొట్టే గ్రావెల్ మాఫియా, శాండ్ మాఫియా ఆగడాలను అడ్డుకోవాలని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట, బుచ్చిరెడ్డిపాలెం మండలాలకు చెందిన తహశీల్దార్లతో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇసుక రీచ్‌లకు సంబంధించి ప్రభుత్వం విధివిధానాలు రూపొందించే వరకు నియోజకవర్గ పరిధిలోని ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తరలింపు నిలిపివేయాలన్నారు. శాండ్ మాఫియా కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. అక్రమ మైనింగ్, అడ్డగోలు రియల్ ఎస్టేట్ అనుమతులపై అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అవకతవకలు, అవినీతి జరిగినట్టు తన దృష్టికి వస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో ఏపార్టీ నేతలున్నా ఉపేక్షించవద్దని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రశాంతి రెడ్డి సూచించారు.

రైతులకు కిట్లు అందజేత

ప్రజాశక్తి-సీతారామపురం

మండల పరిధిలోని అయ్యవారిపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఎ బి వి 04 రకం సజ్జ మినీ కిట్‌లను జిల్లా ఆత్మ డిపిడి శివన్నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో విజయవంతమై మంచి దిగుబడి సాధించిన ఎబివి 04 రకం విత్తనం మొదటగా జిల్లాలో అయ్యవారిపల్లి రైతు భరోసా కేంద్రంలోని రైతులకు ఇచ్చామన్నారు. సరైన మంచి దిగుబడి పొందిన తర్వాత ఇదే విత్తనం సమీప రైతులు అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అలాగే సజ్జ యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేసిన పిఎం కిసాన్ 17వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులతో కూర్చొని వీక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుగ్గయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు నరేంద్ర, లక్ష్మీ నారాయణ, ఎంపిఇఒ వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక సహాయకురాలు శ్వేత పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

దుత్తలూరు మండల పరిధిలోని నర్రవాడలో వెలసియున్న వెంగమాంబ పేరంటాలు దేవస్థానం బ్రహ్మోత్సవాలు నిర్వహణపై ఆలయ ట్రస్ట్ ఆఫీస్ ఆవరణంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని మాట్లాడుతూ వెంగమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడవలసిన బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. ముఖ్యంగా మంచినీటి వసతి టాయిలెట్స్ ట్రాఫిక్ కంట్రోల్ చేయాలన్నారు. వైద్య అధికారులు అత్యవసర చికిత్స మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎవరి దగ్గర లేని మందులు ముందుగా తమకు సమాచారం అందిస్తే మందులు సమకూరుస్తామన్నారు. మద్యం సేవించి ఆలయానికి వచ్చే వారిని ఉపేక్షించవద్దు అని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ శాఖ వారు భక్తులపై సున్నితంగా వ్యవహరించి రక్షణ కల్పించాలని తెలిపారు. రోడ్డు పక్కన చెట్లు తొలగింపు చేయాలన్నారు. జిల్లా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా వెంగమాంబ దేవస్థానాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం ఆలయానికి సమీపంలో ఉన్న గోశాలను సందర్శించారు. గోవులకు అవసరమైన సదుపాయాలను త్వరలోనే సమకూరుస్తామని తెలిపారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు పెద్ద భద్రయ్య ఆలయ ధర్మకర్త వెంకట సురేష్ పచ్చవ కరుణాకర్ నాయుడు ధర్మకర్తని మండలి కార్యనిర్వహణ అధికారి ఉషశ్రీ ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చెంచల బాబు యాదవ్, మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు, బిజెపి మండల అధ్యక్షులు చుండి హరిగోపాల్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా కార్యదర్శి బ్రహ్మారెడ్డి, కామేపల్లి వెంకటరత్నం, గూడా నర్సారెడ్డి, లింగాల నాగిరెడ్డి, కాకర్ల వెంకట్, మాజీ జెడ్‌పిటిసి చీదర్ల మల్లికార్జున, ఎంపిటిసి దయానందం సర్పంచ్ ఈలారి నాగయ్య, అన్ని శాఖల అధికారులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆత్మకూరు మండలంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులతో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ముందుండి పనిచేస్తుందని అందుకు స్పందనగా ఆత్మకూరు పేరారెడ్డిపల్లి, వాసిలి, కరటంపాడు, మురగళ్ళ, బట్టేపాడు కాంప్లెక్స్‌ల పరిధిలో పాఠశాలలో ఎక్కువమంది ఉపాధ్యాయుల సభ్యత్వం స్వీకరించారన్నారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వెంగయ్య, ఎస్‌కె సాజిత్, దయాకర్, తదితరులున్నారు.

మంత్రి 'ఆనం'కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిని ఇర్లపాడు మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు గుర్రం నాగేశ్వరరావు నెల్లూరులోని ఆయన స్వగృహంలో మంత్రిని కలసి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు నాయకులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు :

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 498 పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 409 పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 89పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్ 11ఎన్ బి77 ఆర్ఆర్ 01ఉన్నాయని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.87 కాగా కనిష్ఠ ధర రూ.70, సగటు ధర రూ.76.01నమోదు కాగా, వేలంలో 7మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న డాక్టర్ కె.నళినిపద్మ

ప్రాంతీయ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోంలో పట్టణ జెవివి అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కావలి రెడ్‌క్రాస్, యు.టి.ఎఫ్, పట్టణంలోని పలు స్వచ్ఛంద సంస్థల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో "డాక్టర్స్ డే" సందర్భంగా 'ఇండియన్ మెడికల్ అసోసియేషన్' కావలి వారి ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకులో నిర్వహించ దలచిన 'రక్తదాన శిబిరానికి' సంబంధించి ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, డాక్టర్ కె.సుబ్బారావు (కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు), డాక్టర్ కె.నళినిపద్మ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, ఉపాధ్యక్షులు కె.హరినారప రెడ్డి, జె.వి.వి. జిల్లా కార్యదర్శి వేములపాటి. మాధవ, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు.రవిప్రకాష్, జె.వి.వి. జిల్లా కార్యదర్శి వేములపాటి.మాధవ, కావలి సోషల్ రిఫార్మర్స్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు.చిన్న, యు.టి.ఎఫ్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీదేవి, యు.టి.ఎఫ్. జిల్లా కార్యదర్శి బెల్లంకొండ. మాధవ రావు, కావలి రోటరీ అధ్యక్షు రాలు ఎస్.స్వర్ణలత, కావలి పట్టణ జె.వి.వి. సంయుక్త కార్యదర్శులు సిహెచ్.శారద, శ్రీకర్ల.వెంకయ్య, గుణకల.శివయ్య, జె.వి.వి. జలదంకి అధ్యక్షులు ముత్తంశెట్టి.రమేష్, జె.వి.వి. కొండాపురం మండల అధ్యక్షులు పదర్ల. శ్రీనివాసులు, మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు దిలీప్ కుమార్, ది వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మొగల్ సలీంబేగ్, ది మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ అధ్యక్షులు షేక్.రఫీఅహ్మద్, అబ్దుల్‌కలాం ట్రస్ట్ అధ్యక్షులు సాయితేజ, విజయభారత్ ట్రస్ట్ అధ్యక్షులు యంగల.కిరణ్ కుమార్, జాగో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు షేక్.జమీర్, కావలి పట్టణ జె.వి.వి. కార్యవర్గ సభ్యులు, అమిరిశెట్టి.హజరత్తయ్య, మండవ. వెంకట రమణయ్య, ఎం.వి.ఎన్. ప్రసాదరావు, మొగిలిశెట్టి.జమున, గాదిరెడ్డి.శ్రీకీర్తి, శ్రీనివాసులు రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : కావలి
ఐ.పి.నెం. 12/2022

బిట్వీన్:
షేక్. మహమ్మద్ రఫి - పిటీషనర్
వరెస్సస్
1. **తాటిపర్తి చిన్న అలియాస్ చిన్నయ్య**
2. **భార్గవ్ తేజ్**
3. **గంగపట్ల అశోక్**
4. **కొణతం శ్రీరాములు**
5. **ఆరుముళ్ల లాబాన్**
6. **కర్రా రాజు** - రెస్పాండెంట్లు

<u>నోటీసు</u>

టు,
1. **భార్గవ్ తేజ్** - 2వ రెస్పాండెంట్
గీతాంజలి స్కూలు వెనుక, రైటర్ బిజినెస్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, బాలాజీనగర్, నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
2. **గంగపట్ల అశోక్,**
తండ్రి **ఇజ్రాయిల్** - 3వ రెస్పాండెంటు
3. **కొణతం శ్రీరాములు,**
తండ్రి **చెన్నయ్య** - 4వ రెస్పాండెంటు
4. **ఆరుముళ్ల లేబాన్,**
తండ్రి **ఆనందం** - 5వ రెస్పాండెంటు
5. **కర్రా రాజు,**
తండ్రి **వెంగయ్య** - 6వ రెస్పాండెంటు

2 నుండి 6వ రెస్పాండెంట్లు నివాసం పెద్దపవని గ్రామం, లింగసముద్రం మండలం, (ఓల్డ్ ప్రకాశం జిల్లా) ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు వ్యవహారములో మీరు రెస్పాండెంట్లు అయి ఉన్నారు. పిటిషనర్‌పై కోర్టులో ఇన్‌సాల్వెన్సీ పిటిషన్ దాఖలు చేసియున్నారు. పై కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీకు జారీ కానందువలన శ్రీ పైకోర్టు వారు మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీచేయమని కోరుచూ పై కేసును **తేది: 20-06-2024** నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు **తేది: 20-06-2024 ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు స్వయముగా గానీ, లేక మీ తరపు న్యాయవాదిని కానీ హాజరుపడి పై దావాలో మీరు తెలుపుకొనవలసిన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై వాజ్యమును మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: **20-06-2024**

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వి.నాగరాజు
పిటిషనర్ తరపు న్యాయవాది, గుడ్లూరు
సెల్: **9908403140**